జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 27 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

## ములుగు పర్యాటక కేంద్రం సందర్శన





2లో...






## రూ.3.60కోట్లతో
# హై లెవెల్ వంతెన

**ఎంపీ రామసహాయం, ఎమ్మెల్యే జారేతో కలిసి శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



**అశ్వారావు పేట, డిసెంబర్26, ప్రజాజ్యోతి:** మండలంలోని కేశప్పగూడెం అల్లాడివారి గుంపు వద్ద రూ.3.60 కోట్లతో నిర్మించినున్న హై లెవెల్ వంతెనకు ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. వర్షం వస్తే కేసప్ప గూడెం నుండి మొద్దులగూడెం ,గుర్రాల చెరువు గ్రామాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని ఈ వంతెన నిర్మాణం వల్ల ప్రజల ఇబ్బందులు తప్పుతాయని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి నియోజకవర్గనాయకులు జూపల్లి రమేష్ చిన్నంశెట్టి సత్యనారాయణ ,తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, మిండా హరిబాబు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం...**

**ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం.**

**ఆ కుటుంబం కోసమే ప్రతిపక్షం వక్రీకరించి ప్రచారం చేస్తోంది**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వీకే రామవరం వద్ద 1.60 కోట్లతో హైలెవల్ వంతెనకు శంకుస్థాపన**

## పార్టీలకు అతీతంగా..
# ఇందిరమ్మ ఇండ్లు

**ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:** పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభిస్తామని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లతో కలసి పూసుగూడెం, కొత్తూరు గ్రామాల మధ్య వీకే రామవరం వద్ద రూ 1.60 కోట్ల పంచాయితీ రాజ్ నిధులతో నిర్మించే హైలెవల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ లోని గెస్ట్ హౌస్ లో ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ,కోరం కనకయ్య,టిఎస్ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, లతో కలసి ఏర్పటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదవాడు కలలు కన్న ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన సాగుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఆరు గ్యారెంటిలతో పాటు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి లో పలు పంచుకొని, సలహాలు ఇవ్వాలని ప్రతి పక్షాన్ని కోరితే, ప్రతి పక్ష నాయకుడు కనీసం అసెంబ్లీకి రాకుండా, వారి సైన్యాన్ని అసెంబ్లీకి పంపి ఎలాంటి బీభత్సం సృష్టించారో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ధరణి పేరుతో పల్లె, పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించి, ఇందిరమ్మ రాజ్యం వస్తే ధరణి ని సముద్రం లో కలిపేస్తామని

మిగతా 2లో...

## ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి... మంత్రి పొంగులేటి**



**దమ్మపేట, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా

మిగతా 2లో...



# అమ్మో..ఇసుక తోడేళ్ళు..

**అర్ధరాత్రులలో ఆగని ఇసుక అక్రమ రవాణా**

**లక్ష్మీదేవిపల్లి మండలంలో అధికారులు ఉన్నట్లా... లేనట్లా..?**

**రాత్రి వేళలో జోరు వాహనాలతో బెంబేలెత్తుతున్న జనం**

**అరికట్టే వారేరి...?**

**లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)** ఆక్రమదారులకు హద్దు లేకుండా పోతుంది. రాత్రి పగలు తేడా లేకుండా లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇసుక తోడేళ్ళు రాజ్యమేలుతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అలవాటు పడ్డ రవాణాదారులు . రాత్రి వేళలో ఇళ్ల మధ్య పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ జోరుగా వాహనాలు నడుపుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా కోసం పోటీపడి ఇసుకను ముందు తీసుకు వెళ్లాలని ట్రాక్టర్లు ఇష్టం వచ్చిన రీతిలో స్పీడ్ డ్రైవింగ్ కు పాల్పడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు తెప్పిస్తున్నారు. మండలంలోని సమీప చెరువులు, వాగుల్లో ఇసుకను

మిగతా 2లో...

## ములుగు పర్యాటక కేంద్రం సందర్శన

**ఇల్లందు, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

మండలంలోని పూబెల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న పర్యాటక కేంద్రం మాదిరిగా ములుగు జిల్లాలో గోవింద్రాలపేట మండలం పస్రా గ్రామం సమీపంలో బ్లాక్ బెర్రీ దీవుల టూరిజం ప్రదేశాన్ని గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు సందర్శించడం జరిగింది. పూబెల్లి చెరువు సమీపంలో నివాస టెంట్లు, బోటింగ్, గ్రామ సమీపంలో ఉన్న కొండలపై ట్రెక్కింగ్, గ్రామంలో సైక్లింగ్, దండ గుండాల ఆనుకొని ఉన్న చలి గుండాలు, సెలయేర్లు చూడటం, గ్రామంలో క్యాటిల్ అండ్ షీప్, గోట్స్ షెడ్ చూపించడం, గిరిజన వంటకాల తయారీ, ఆదివాసి గిరిజనుల యొక్క సాంస్కృతిక సాంప్రదాయాలను పర్యాటకులు ఆస్వాదించేలా చేయడం, గిరిజన యువకులతో వాలీబాల్ ఆర్చరీ పర్యాటకులతో ఆడించటం వంటి తదితర కార్యక్రమాలను వెళ్లారు. ఈ కార్యక్రమంలో పూబెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, పూజ గ్రామ సంఘం అధ్యక్షురాలు తోలెం కృష్ణవేణి, గ్రామస్తులు మూతి బాయమ్మ, మూతి ముత్యాలు, జోగ శ్రీకాంత్, యెట్టి కిరణ్, మచ్చ నవీన్, కల్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...





(మొదటి పేజీ తరువాయి...)

లోక్ సభ సభ్యులు రామసహాయం రఘు రామిరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబులతో కలసి మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాలు పంచుకున్నారు. ముందుగా మండల పరిధిలోని నాచారం, గున్నేపల్లి గ్రామాలలో నిర్మించిన నూతన పంచాయితీ కార్యాలయ భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణ నమూనా శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి పాల్గొని ప్రసంగించారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ గత పదేళ్ళ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం లో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో సుమారు 20లక్షల గృహాలు నిర్మించామని, ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తూతుమంత్రంగా ఇళ్ళు నిర్మించిందని మంత్రి విమర్శించారు. ప్రజా పాలనలో నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాల మంజూరు లో కుల, మత, పార్టీల బేషజాలు, ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేని పారదర్శక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందని మంత్రి తెలియజేశారు. తొలి విడతలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో తమ పేరులేదని ఎవ్వరూ కలత చెందవలసిన అవసరం లేదని, ఇందిరమ్మ గృహాల నిర్మాణ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి తెలియజేశారు. గిరిజన ప్రజలు అధికంగా ఉన్న మండలంలో మరిన్ని గృహాలు అధికంగా మంజూరు చేయడానికి మరింత కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, యువజన అధ్యక్షులు కాకా రమేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, శ్రీరాముల ప్రసాద్, నాయకులు యర్రగొర్ల రాధయ్య, కోటగిరి సత్యం బాబు, పర్వతనేని ప్రసాద్, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, చామర్తి గోపీ శాస్రీ, రావు రవిశంకర్ (పండు), సాయిల నరసింహారావు, రొయ్యల కుమార్, పూచి వసంతరావు, నాయుడు శ్రీను,

# పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి...)

ఇచ్చిన హామీ మేరకు, ప్రజల సూచనలకు అనుగుణంగా కొత్త చట్టాన్ని తీసుకువస్తే, ప్రతి పక్ష నాయకులు అసెంబ్లీలో కిష్కింద కాండ సృష్టించి, దాడికి ప్రయత్నించడం బాధాకరమన్నారు. ప్రజలు రెండు సార్లు బుద్ది చెప్పారని, మళ్ళీ గ్రామ, జిల్లాస్థాయి ఎన్నికలలో మళ్ళీ బుద్ధిచెపుతారని గ్రహించిన ప్రతి పక్ష నాయకులు ప్రజల ముందుకు వెళ్లలేకనే మీడియా ముందు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఎంఐఎం శాసన సభ్యులు అన్నట్లు ఆ కుటుంబం లోని నలుగురి కోసం, తప్ప ప్రజల శ్రేయస్సు కోసం కాదన్నారు. ఆ కుటుంబం లోని ఒకరి పేరుతో ప్రజల సొమ్ము కొల్లగొట్టి విదేశాలకు తరలిస్తే ఆ సొమ్మును వెనక్కి తేవాలని ప్రభుత్వం తెలిస్తే దాన్ని వక్రీకరించి, రాజకీయ లబ్ధి పొందాలని ఆ కుటుంబం తలుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన విధంగా రాష్ట్రంలో మొత్తం 1.15 కోట్ల దరఖాస్తులు వస్తే వాటిలో 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గడిచిన పన్నెండు రోజులలో సుమారు 41 లక్షల దరఖాస్తులను అధికారులు పరిశీలించి, ఇందిరమ్మ ఇండ్ల పోర్టల్ లో అప్లోడ్ చేసారని అన్నారు. మిగిలిన సర్వే సైతం త్వరలోనే పూర్తి చేసి పార్టీ, వర్గం, ప్రాంతాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, డిసిసిబి ఉపాధ్యక్షుడు తుళ్లూరు బ్రమ్మయ్య, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు, తహశీల్దార్ గుడ్ల పుల్లారావు, పీఆర్ ఇఇ శ్రీనివాసరావు, ఎస్ ఈ సురేష్, ఇరిగేషన్ ఎస్ఈ సురేష్, డిఇ మోతిలాల్, ఆర్ ఐ లు భద్రు, సత్యవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, నాయకులు పెటేటి నరసింహారావు, కారం సుదీర్, గాదె తిరుపతి రెడ్డి, నాగళ్ల వెంకటేశ్వరరావు, శనగపాటి రవి, పాలకుర్తి రత్న భూషణం, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవి తేజ, గుంటూరు సాయి రాం, పాలకుర్తి రవి, మడకం శ్రీను, మడకం రవి, సుమిత్, సురభి రాజేష్, పాల్గొన్నారు.





# అమ్మో.. ఇసుక తోడేళ్ళు...






(మొదటి పేజీ తరువాయి...)

తోడేస్తూ నీటి వనరులను తగ్గిస్తున్నారు. జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు దృష్టి సారించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తైన చూడక పోవడం గమనార్హం. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లోని లక్ష్మీదేవి పల్లి, చాతకొండ, మునిసిపాలిటీ పరిధి లోని పాత కొత్తగూడెం, పెనుబల్లి, గాజులరాజం బస్తీ తదితర ప్రాంతాలలో ఇసుక తోడేళ్ళు చెలరేగిపోతున్నారు. రాత్రి వేళల్లో అధికారుల కన్నుకప్పి 10 నుంచి 15 ట్రాక్టర్ల ద్వారా తదితర ప్రాంతాలలో జోరుగా కొనసాగిస్తున్నారు. అక్రమణకు అడ్డుపడితే తత అంతు చూస్తామంటూ బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారు. ప్రభుత్వం అధికారికంగా ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసి ఆయ గిరిజన సొసైటీల ద్వారా ఇసుకను వినియోగ దారుడకి అందించాల్సినది పోయి ఇసుక అక్రమణ దారులకు అడ్డదారిరలో అనుమతులు కూడా అధికారులు ఇస్తున్నట్లు తెలుస్తుంది. మేము ఇలానే చేస్తాం. మీరు అలానే చూడండి అధికారులకు సవాల్ విసిరినట్లు అక్రమ దారులు హెచ్చరికలు జారీ చేస్తూ, అటు రెవిన్యూ, ఇటు పోలీస్ శాఖలను సైతం వారి కనుసన్నల్లో ఈ తతంగం అంతా నడుస్తున్నప్పటికీ ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు .. ఆరు కాయలుగా చలామణి అవుతుంది. ఒక్కోసారి సమాచారం తెలుసుకున్న అధికారులు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుపడి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్లకు తరలిస్తూ, జరిమానాలు విధిస్తున్నప్పటికీ ఇదేమి పట్టనట్లుగా అలా వెళ్తాం .. ఇలా వస్తాం.. ఇదంతా సదా 'మాములే ' అంటూ కాలర్ ఎగరవేసుకుంటూ వెళ్లిపోవడం విడ్డూరంగా మారింది. ముందుంది ముసళ్ళ పండుగ అన్నట్లు రానున్న వేసవిలో వాగులు వంకలు ఎండిపోయి నీటి సాంధ్రత పూర్తిగా పడిపోయి, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు కన్నీటి కష్టాలు తప్పేటట్లు లేవు. తాగునీరు కోసం పల్లెజనం పానిపట్టు యుద్ధం చేయకముందే తోడేస్తున్న ఇసుకను పరిరక్షించుకుంటే నీటి వనరులు అధికమై ప్రజలకు తాగునీటి కష్టాలు ముప్పు తప్పినట్లు అవుతుంది. ఇప్పటికైనా అధికారులు ఆయా మండలాల్లో జోరుగా కొనసాగుతున్న ఇసుక తోడేళ్ల భరతం పడితే కాని నీటి నిల్వలు కాపాడుకోగలుగుతామని ప్రజలు వేడుకుంటున్నారు. అధికారులు ఇసుక ఆక్రమణలను అరికట్టాల్సిని బాధ్యత రెవిన్యూ, పోలీస్ శాఖకే ఉందని ప్రజలు భావించినంత చర్యలు తీసుకోవడం ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో ప్రశ్నార్థకంగా మారింది.

# ఉత్సాహభరిత వాతావరణంలో సిపిఐ శత వసంత వేడుక

**– ఎరుపెక్కిన భద్రగిరి**

**– భారీ మోటార్ సైకిల్ ర్యాలీ**





*భద్రాచలం టౌన్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణం లో గురువారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్స వ వేడుక గురువారం భద్రాచలంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. పట్టణప్రధానకూడళ్లవద్దభారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఎర్రజెండాలు, తోరణాలతో పట్టణ వీధులు అరుణ వర్ణమయ్యాయి. స్థానిక సిపిఐ కార్యాలయంలో,అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన దిమ్మెల వద్ద పార్టీ జెండాలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లాకార్యవర్గసభ్యులురావులపల్లిరవి కుమార్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నూరేళ్ల త్యాగాలు, పోరాటాలకు గుర్తుగా కేక్ కట్చేసి అనంతరం పట్టణంలో సుమారు 100మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఐ జిందాబాద్ బాద్ అంటూ పెద్ద పెట్టున చేసిన నినాదాలు, నూరేళ్ల ఉత్సవ ర్యాలీ పలువురుని ఆకట్టుకుంది. . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు కల్లూరి, రావులపల్లి మాట్లాడుతూ స్వాంతంత్ర్యానికి ముందు 1925వ సం.లో భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్లో ఆవిర్భవించిందన్నారు. సిపిఐ నూరేళ్ల పార్టీగా అవతరించడం ఆనందంగా ఉందని, ఈ నూరేళ్ల కాలంలో ఎన్నోకష్టాలు, నష్టాలను చవిచూసిందని, ఎర్రనిరక్తాన్నిచిందించిఎందరోప్రాణ త్యాగాలను చేశారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తూనే ఉంటుందన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందన్న వారే దేశానికి ఎర్రజెండాల అవసరం ఉందంటూ బాహాటంగా ప్రకటించడం ఆ పార్టీ పోరాటాలకు ప్రతీక అని చెప్పారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు కనుమరుగై పోయాయని, కానీ సిపిఐ నాటి నుండి నేటి వరకు అదే పంథాలో వంద నం. పూర్తి చేసుకుందని భావోద్వేగానికి లోనయ్యారు. దేశస్వాతంత్ర సమరంలో పార్టీ తనదైన పాత్ర పోషించి బ్రిటీష్ బానిససంకెళ్లనుండివిడిపించేందుకు పోరాటాలు చేశారని, దేశం సిద్ధించిన తర్వాత కూడా హైదరాబాద్ సంస్థాన్నాన్ని భారత్లో విలీనం చేసేందుకు నిజాం సైన్యానికి ముచ్చెమటలు పోయించి విజయం సాధించినట్లు చెప్పారు. ఈ భూమి ఉన్నంత వరకు, సూర్యుడు ఉదయించినంత కాలం ఎర్రజెండా రెపరెపలు మరింతవన్నెను సంతరించుకుంటాన్నారు. ఈ దేశానికి, దేశంలోని ప్రజలకు ఎర్రజెండా ఒక్కటే ప్రత్యామ్నాయం అని, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల నిరంతరం అండాగ ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న రాజకీయ నాయకుల మెడలు వంచి సమ సమాజ స్థావనకు పునరాంకితం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, కొండబాబు, త్రిరమూర్తులు, మహేష్, సాయిలి గంగాధర్, శోభన్, రామారావు, వెంకన్న, శ్రీనివాస్, కిలిమి ఎల్లారెడ్డి, వేణు, రమేష్, కరుణ కుమారి, ఉమాదేవి, జ్యోతి, సుజాత, లక్ష్మీ, యామిని, రామలక్ష్మి, రామచందర్, సురేష్, మైదిన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడల సిపిఐ శతజయంతి ఉత్సవాలు





*ఇల్లందు, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:*

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) శత జయంతి వేడుకలను గురువారం పార్టీ శ్రేణులు వాడవాడలఘనంగానిర్వహించారు. ఏరియావర్క షాప్, ఎస్అండ్పిసీ, 21పిట్, విఠల్ రావు విగ్రహం, 24ఏరియా అమరవీరులస్థూపం, పాతబస్టాండ్, జగదాంబ సెంటర్, కళాంజలి సెంటర్, గౌపయ్యస్థూపం, ఆఫీస్ సెంట్రల్ లో ఎర్ర జెండాలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ గడ్డపై వందేళ్ళ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అధికారం ఉన్నలేకపోయినా పేదవాడికి కష్టం కలిగినప్పుడల్లా కనిపించే జెండా భారత కమ్యూనిస్టు పార్టీ జెండా అని, వంద ఏండ్లలో ఎర్ర జెండా లేని పోరాటం లేదని తెలిపారు. కార్మిక హక్కుల సాధనకై ప్రజా చైతన్య పోరాటాలకై కష్టం కలిగిన ప్రతి పేదవాడి గుండెచప్పుడు ఈ ఎర్ర జెండా అలాంటి ఎర్రజెండా లేదన్న వారికి కమ్యూనిస్టులు లేరని అన్న వారికి కళ్ళు తెరుచుకొని ఒక్కసారి చూడమని పేర్కొన్నారు. అధికారం ఉన్నలేకపోయినా ప్రజా శ్రేయస్సుకోసం పాటుపడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఈరోజు వంద మందితో ఓ కార్యక్రమం చేయాలంటే వేలు, లక్షలు ఖర్చు పెట్టేటువంటి పార్టీలు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వేలాదిమందిని తరలించే శక్తి కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, కండంతరాలు దాటిన కనపడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. తాము నిజంగా అధికారం కావాలనుకుంటే ప్రస్తుతం ఎన్నో పదవులు అనుభవించే వాళ్ళమని గుర్తు చేశారు. ఇంతా కాలం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాస శ్రీనివాస్, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, ప్రముఖ వైద్యులు డా. టి. సుధాకర్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, బొల్లి కొమరయ్య, కొరిమి సుందర్, దాట్ల శ్రీకాంత్, మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, తాండ్ర లక్ష్మీ నారాయణ, వల్లాల రాజమౌళి, జంగంపల్లి మొజెస్, దాట్ల వెంకటేశ్వర్లు, బొప్పిశెట్టి సత్య నారాయణ, ఇమ్రాన్, భాస్కర్, రామకృష్ణ, బజారు ఆంజనేయులు, మైఖేల్, కాకటి రమేష్, షేక్ వలి, కమటం చంద్రకళ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బేతంపూడి దర్గా ఉర్సు

*టేకులపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:*

మండలంలోని బేతంపూడి హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ బిహారీ బాబా దర్గా ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన బిహారి బాబా ఉర్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్, హైదరాబాద్, నాగపూర్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తుంటారు. మూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలకు బ్రహ్మాండంగా దర్గా కమిటీ నిర్వాహకులు ఏర్పాటులను చేశారు. ఈనెల 27న రాత్రి కొత్తగూడెం సూపర్ బజార్ మాలిక్ నివాసం నుంచి పవిత్రమైన గంధాన్ని మేళ తాళాల నడుమ తీసుకువచ్చి దర్గాలో ప్రతిష్టించడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఖవ్వాల్ సయ్యద్ ఖాన్ ఆర్షి చేత ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించుచున్నారు. ఏటా మాదిరిగానే మా అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఉత్సవాలకు వచ్చే వాహనాలు రద్దీతోపాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.



## మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



*ఇల్లందు, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:*

పాల్వంచలో పలు శుభకార్యాలకు హాజరై ఇల్లందు మీదుగా హైదరాబాద్ వెళ్తున్న తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను గురువారం మండలంలోని బొజ్జాయిగూడెం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, వడియాల చిట్టిబాబు, ఎస్. కె జానీ, పింగళి నరేష్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న - ఎమ్మెల్యే సతీమణి



*టేకులపల్లి, డిసెంబర్26, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామంలోని సుబ్బారావు నూతన గృహప్రవేశాన్నికి ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై సుబ్బారావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక పూజాల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జారే సమ్మక్క, సీ.హెచ్ శ్రీను, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కణతాల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు చరిత్ర

*టేకులపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండల కేంద్రంలో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ ఎగరేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలే సిపిఐ ఆయుధం. త్యాగాలతో కలిగి చరిత్ర సిపిఐ పార్టీది. మనిషిని మనిషి దోపిడీ చేయని సమసమాజ నిర్మాణం కోసం అభిరుభించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని సిపిఐ నేర్పిందని పునరూదట్టించారు. సిపిఐ 100వ ఆవిర్భావ వార్షికోత్సవాలను టేకులపల్లి మండల కేంద్రంలో ఘనంగా కేక్ కట్ చేసుకొని ప్రజలకు పంచిపెట్టారు. పోరాటాలు ఉద్యమాలతో ప్రజలకు కార్మిక వర్గానికి అనేక హక్కులు సౌకార్యాలు సాధించి పెట్టిందని. ఎందరో అమరవీరులు నెలకొరిగారని మరెందరో ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణ పరంగా గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎజ్జు భాస్కర్, గూగులోతు శ్రీను,వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, లక్ష్మణ్, సతీష్, రవీందర్, ప్రసాద్, రామారావు,నరేందర్, నరేష్,సోనీ,విజయలక్ష్మి, బిచాలి,అవంతిక,సీత తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయులకు గృహకేటాయింపు పై ప్రజాప్రెస్ క్లబ్ వినతిపత్రం



**దమ్మపేట,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి );**

పాత్రికేయులకు ఇందిరమ్మ గృహాలను కేటాయించాలని దమ్మపేట ప్రజాప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగిర్ ఆధ్వర్యంలో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు.ప్రజాప్రెస్ క్లబ్ చైర్మన్ దస్తగిర్ పాత్రికేయులకు సొంత గృహాలు లేకుండా కాలం వెళ్ళదీస్తున్నామని,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన పాత్రికేయులను గత ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని,ఈ ప్రభుత్వం లోనైనా పాత్రికేయులకు ఇళ్ళు కేటాయించి ఆదుకోవాలని దస్తగిర్ పాత్రికేయుల తరపున సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా స్పందించిన మంత్రి గృహనమునా శంకుస్థాపన ఆవిష్కరణ కార్యక్రమం లో పాత్రికేయులకు ఇందిరమ్మ గృహాల మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా సిపిఐ శతాబ్ది వేడుకలు

### పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన కామ్రేడ్ యార్లగడ్డ ఈశ్వరరావు



**దమ్మపేట, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి );**

భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది వేడుకలు గురువారం దమ్మపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.వేడుకలలో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కూకలకుంట సత్యనారాయణ, యార్లగడ్డ ఈశ్వరరావు లు స్వర్గీయ కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యార్లగడ్డ ఈశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటి నూరు వసంతాలు పూర్తి చేసుకోవడం చాలా ఆనందదాయక మైన విషయమని అన్నారు.1925 డిసెంబర్ 26 న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని కాన్పూర్ పట్టణంలో పురుడు పోసుకున్న సిపిఐ పార్టీ దేశంలో పేదల బ్రతుకులలో మార్పుకై పెట్టుబడి దారులకు,బూర్జువా విధానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిందని,భవిష్యత్తు లో చేస్తూనే ఉంటుందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంనుండి,ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటం వరకు ఎన్నో ఒడిదుడుకుల్ని కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొందని, కార్యకర్తలే పార్టీ కి పెట్టని కోట అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ వేడుకలలో మండల కార్యదర్శి సుంకుపాక ధర్మా,సహాయ కార్యదర్శి బత్తుల సాయి,దొంగ లక్ష్మీనారాయణ, రాపోలు శ్రీమన్నారాయణ, నల్లా ప్రసాద్, కొర్సా వెంకటేష్, జాన్ బీ,నక్కా నాగమణి, గాజుబోయిన కృష్ణవేణి, ఈశ్వరి,సత్యవతి,రాధిక,వీరస్వామి,వెంకటేష్,శ్రీను,విక్టర్,సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఆరు గ్యారెంటీలు..సిపిఎం

**దమ్మపేట,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి );**




ఆరు గ్యారెంటీ లు,భూటకపు హామిలతో రాష్ట్రం లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ లను పూర్తిచేయాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ మండల స్థాయి సమావేశాన్ని కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ మెంబర్ కొక్కెరపాటి పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుల్లయ్య మాట్లాడు తూ ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రులు చెబుతున్నట్టు గా 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా జరగలేదని,క్షేత్రస్థాయిలో రుణమాఫీ జరిగిన రైతుల వివరాలను సేకరించి మిగతా లబ్ధిదారులకు రుణమాఫీ చేసితీరాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన మహిళలకు ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క పథకం కూడా పూర్తి కాలేదని విమర్శించారు. ఏడాది పండుగలు వంటి కార్యక్రమాలను ప్రక్కన పెట్టి హామీ లు ఏ మేరకు అమలవతున్నాయో కాంగ్రెస్ ప్రభుత్వం సమీక్షించుకోవాలని పుల్లయ్య సూచించారు. హైడ్రా,మూసీ ప్రక్షాళన, సినీనటుడు అల్లుఅర్జున్ వంటి విషయాలను అసెంబ్లీ లో ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలను పక్కదోవ పట్టించాలని చూస్తున్నారని,మొద్దు నిద్రను మాని ఎన్నికల హామిలను నేరవేర్చే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా అడుగువేయాలని,లేదంటే రాష్ట్రం లో ప్రతి పక్షాలను ఏకంచేసి ప్రజా సమస్యలపై ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తానని పుల్లయ్య హెచ్చరించారు.అనంతరం అంబేద్కర్ ను లోక్ సభ సాక్షిగా అవమానించిన దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలనే డిమాండ్ తో వామపక్షాలు డిసెంబర్ 30న తలపెట్టిన దేశ వ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు,జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీ నారాయణ, మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు,మోరంపూడి కేశవరావు, కొప్పుల శ్రీనివాసరావు, ఆంగోతు చెన్నకేశవులు,కొలిపోగు శ్రీనివాసరావు, పెనుబల్లి నానారావు, పి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి ఉంటే కొండంత బలం

### ఈ నెల 28వ తేదీ జరిగే రెండు పార్టీల విలీన సభను జయప్రదం చేయాలి

### రెండు పార్టీల విలీనం పోస్టర్ ఆవిష్కరణ



**టేకులపల్లి, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి :**

ఎర్రజెండ అంటే పోరాటాలకు పెట్టింది పేరుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గిరిజన ప్రాంతం ప్రజలకు,బడుగు బలహీన వర్గాలకు పోరాటాలతో న్యాయం చేసి యనలేని పేరు తెచ్చుకున్న పార్టీ ఎర్రజెండా పార్టీ అయిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీ నాయకులలోని కొన్ని కలహాలతో విడిపోయినటువంటి పార్టీలు కలిసి ఉంటే కొండంత బలం అని భావించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీనాన్ని సభ ఈనెల 28 వ తేదీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీనం చేయడం జరుగుతుంది. పార్టీ విలీనం చేసే భాగంలో మహాసభను నిర్వహిస్తున్న దాని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పాతర్లగడ్డలో పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం మండల నాయకులు మేకల వినోద్ ఆధ్వర్యంలో జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు ఏట్టి నరసింహారావు మాట్లాడుతూ 2013 చీలికతో విడిపోయిన విప్లవ పార్టీలు ఈనెల 28న ఐక్యమవుతున్నాయని విలీన సభ నిర్వహిస్తున్నామని వారన్నారు ఈ న్యూడెమోక్రసీ పార్టీలు ఎంతోమందికి కూడు గూడు నీడ కోసం ఉద్యమించాయని ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను ఇచ్చారని వారు అన్నారు. దేశంలో విప్లవ పార్టీలు ఐక్యం కావాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు.విప్లవ పార్టీ చీలికలతో పాలకవర్గాలు బలపడి ప్రజలను మతం పేరుతో కులం పేరుతో విభజిస్తూ పాలిస్తున్నాయని ఆదివాసీల హక్కులను కాలరాస్తూ నూతన హక్కులను తీసుకొస్తున్నారని ఆయన అన్నారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు,మేధావులు, కార్మికులు, కర్షకులు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల వినోద్ తాటి బుచ్చి రాములు మేకల వంశీ పర్సన్ పుల్లయ్య పూణేం చుక్కయ్య రమేష్ వెంకయ్య స్వామి లవన్ కుమార్ లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మె బాట

### ఈ నెల27, 28వ తేదిలో రాష్ట్రవ్యాప్తంగా టోకేన్ సమ్మె పై కార్యదర్శికి వినతిపత్రం అందచేత

**టేకులపల్లి, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి :**



పెండింగ్ బిల్లుల చెల్లింపు, వేతనాల పెంపుతో పాటు తమ సమస్యల పరిష్కారం కోసం టోకేన్ సమ్మె బాట పట్టనున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ వర్కర్స్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి టోకెన్ సమ్మె వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి మండల అధ్యక్ష లు మూడు బిచ్చు గ్రామపంచాయతీ కార్మికులను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఓకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు అన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ టోకెన్ సమ్మెలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) నాయకులు జినక ప్రసాద్ బానోతు నాను. నజీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షకుల కోసం పనిచేసేది సిపిఐ

**చంద్రుగొండ,డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ):**

కార్మిక కర్షకుల కోసం పని చేసేది సిపిఐ పార్టీ అనని సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామనాథం అన్నారు. గురువారం సిపిఐ 100వ ఆవిర్భావ వార్షికోత్సవంలో భాగంగా చంద్రుగొండ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల కార్యాలయం వద్ద సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామనాథం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాల కార్యదర్శులు బొర్ర కేశవరావు ,నారాయణ,నాయకులు జడ శ్రీను,కనకం ఆంజనేయులు,కేసర రాఘవులు,రాములు,నారాయణ,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# ఉద్యమాల చరిత్ర ఎర్రజెండాదే

### భారత్ లో ఎర్ర జెండాకు వందేళ్లు పూర్తి

**జూలూరుపాడు, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

జూలూరుపాడు మండల కేంద్రంలో సిపిఐ 100 వసంతాలు పూర్తి చేసుకున్నసందర్భంగామండలకేంద్రంలో సిపిఐ శ్రేణులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేనిపోరాటాలుచేసేసత్తాకమ్యూనిస్టలకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్యకోసం,పాలకవర్గాలప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీనవర్గాలప్రజలకుఅండగాఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటిరజాకార్ల,భూస్వాముల,పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్ముఖ్లను తరిమికొట్టిలక్షలాది ఎకరాల భూమినిపంచి బాంచన్ దొర నీకాల్మొకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదేనాన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్గ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు,కార్మికవర్గానికిఅనేకహక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని,మరెందరోప్రజలకోసంతమజీవితాలనుత్యాగంచేశారనివారిఆశయాలనుసాధించేందుకుపార్టీశ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతంచేసేవిషయంలోప్రతికార్యకర్త కృషిమరువలేనిదన్నారు,,ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, గుండె పిన్ని వెంకటేశ్వర్లు,( ఏ.ఐ.వై.ఫ్)జిల్లాకార్యదర్శిskనాగుల్ మీరా, సిపిఐ నాయకులు, ఎల్లంకి మధు సొసైటీ డైరెక్టర్ కల్లోజి రజిని గార్లపాటి వీరభద్రం, సిరిపురపు వెంకటేశ్వర్లు తూము కోటయ్య పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వ ల్ల మల్ల సామేలు, గుండే పిన్ని మధు, కొండ వీరయ్య యాస రోశయ్య sk చాంద్ పాషా బడుగు వీరస్వామి చి మట ముత్తయ్య సుబ్బైనసూర్యం,కంచర్లరాజు ఎల్లంకి శీను తాత నరసింహారావు,పాలెపు ప్రభాకర్, గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, కొట్టే శ్రీను,, సటు రామారావుబరగడ రమేష్ పసుపులేటి పవన్, బర్ల ప్రేమమ్మ ఇల్లంగి ఆంథోని, శీలం సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.





# సిఆర్టీ ఉపాధ్యాయుల సమస్యల పై ప్రభుత్వం చర్చలు జరపాలి టిపిటిఎఫ్

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి )**

గిరిజన సంక్షేమ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంవత్సరాల తరబడి గిరిజన విద్యారంగ అభివృద్ధి కోసం పని చేస్తూ తమ సమస్యలపై సమ్మె చేస్తున్న . ఐటీడీఏ ముందు సమస్యల పరిష్కారం కోరుతూ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్టిలు) నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంగిభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనంతో పని చేయవలసి వస్తుందని, జీతాల చెల్లింపులు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించబడకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు మహిళా సిఆర్టి లకు మెటర్నరీ సెలవులు మంజూరు చేయబడకపోవడం, చనిపోయిన సిఆర్టి ల కుటుంబాలకు ఆర్థికపరంగా కారుణ్య నియామకాల పరంగా ఎటువంటి భరోసా ఇవ్వలేకపోవడం, ఇతర డిపార్ట్మెంట్ల మాదిరిగా వీరికి పని చేస్తున్నటైం స్కేలు యొక్క మూలవేతనం చెల్లించబడకపోవడం లాంటి సమస్యలు ఉన్నతాధికారులు చర్చలకు పిలిచి పరిష్కరించకపోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పేరుతో ప్రభుత్వం బెదిరించడం సరికాదని, రెగ్యులర్ ఉపాధ్యాయులు కూడా వీరి సమస్యలపై స్పందించి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని వారు అన్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ వీరికి కుటుంబ భారం పెరుగుతుండగా అందుకు అనుగుణ్యంగా వీరి వేతనాలు పెంచబడకపోవడం, కనీసం మూల వేతనాన్ని చెల్లించకపోవడం ప్రభుత్వానికి తగదని ఇప్పటికైనా వారితో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



## అయ్యప్పస్వామి దేవాలయంలో
# ఘనంగా మండలపూజ మహోత్సవము

**పాల్వంచ, డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ):**

తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయంగా కీర్తించబడుతున్నపాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో మండలపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు,మండల పూజల్లో భాగంగా గురువారం తెల్లవారుఝామునుండే ఆలయ ప్రధాన పూజారి మాధవన్ నంబుద్రి, పూజారి బృందావనం నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, గణపతి హోమం, నాగేంద్ర స్వామి పూజ (సర్పపూజ) వంటి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు,కమిటీ ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానం ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో 3 వేల మంది అయ్యప్పస్వాములకు,మహిళలకు, భక్తులకు అన్నసంతర్పణ చేశారు, ఈ కార్యక్రమాల్లో దేవస్థానం వెల్ఫేర్ ట్రస్ట్, దేవస్థానం కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాస రావు,మేడిద సంతోష్ గౌడ్,బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు,మిరియాల కమలాకర్,కాల్వ భాస్కర్ రావు, బండి లక్ష్మణ్,బేతంశెట్టి వెంకట్, మల్లెల నాగేంద్రం,చారీ,చారీ, దామెర్ల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి





**దమ్మపేట, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి );**

రాష్ట్రరెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం మండలపర్యటన లో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,రికార్డులను,దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయంలో అందుతున్న సేవల తీరును దరఖాస్తుదారులను చరవాణి ద్వారా మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. ఈ క్రమంలో విధులలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు ఉంటాయని కార్యాలయ సిబ్బంది ని మంత్రి హెచ్చరించారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన టిఎన్టియుసి నాయకులు



**బూర్గంపహాడ్, డిసెంబర్26 (ప్రజా జ్యోతి ):**

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కల్లూరు మండలం లోని నారాయణపురం లో గల తమ స్వగృహం నందు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల గురించి వారితో చర్చించారు. వారితో పాటు ఐటీసీ పీఎస్పీడీ టిఎన్టియుసి మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనకమేడల హరిప్రసాద్,గాదె రామకోటి రెడ్డి ఉన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి



**చంద్రుగొండ, డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ):**

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే ఉమర్ అన్నారు. గురువారం ఆయన చంద్రుగొండ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు విప్లవ సంస్థలు చర్చలు ద్వారా పరిష్కరించుకొని ఈనెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు పార్టీల విలీన సభ జరుగుతుందని ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇరుపార్టీల నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికూటి వెంకటరావు, తేజావత్ భీముడు, కిషన్ ,లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



*భద్రాచలం, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి ):* భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామి వారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె విజయవంతం చేయండి

### –సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

*భద్రాచలం టౌన్ డిసెంబర్ 26 ప్రజాజ్యోతి :* గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు, రేపు రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా నిర్వహించనున్న టోకెన్ సమ్మెను పంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. గురువారం వేకువజామున 5 గంటల సమయంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో కార్మికులతో సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి. నర్సారెడ్డి అధ్యక్షతన విస్కృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల వద్దకు వచ్చి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్మికుల సమస్యలను గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో అరెస్టులు ఉండవని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధికారం చేపట్టాక అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు పంచాయతీ కార్మికులతో చర్చించి ఉద్యోగ భద్రతతో పాటు జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ పనివిధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. టోకెన్ సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సీఐటీయూ నాయకులు బండారు శరత్బాబు, నకిరికంటి నాగరాజు, పారెల్లి సంతోష్‌కుమార్, పంచాయతీ యూనియన్ నాయకులు కావుల రవి, చెన్నకేశవులు, కార్మికులు పాల్గొన్నారు.

## సాయి బాబా వారి ఆలయ అన్నదానానికి విరాళం

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి )* భద్రాచలంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో భద్రాచలం వాస్తవ్యులు మోతుకూరి కృష్ణ ఈశ్వరమ్మ దంపతులు కుమారుడు రవికుమార్ 54 వేల రూపాయల విరాళాన్ని గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి గాను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సతీష్‌కి అందించారు. ఈ సందర్భంగా విరాళం అందించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటు అందజేశారు. గురువారం మధ్యాహ్నం అన్నదానంలో అయ్యప్ప స్వాములు భక్తులు ఒక వెయ్యి రెండు వందల మంది బాబా వారి అన్నప్రసాదం స్వీకరించాగా, భద్రాచలం సరోజినీ వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు 120 మందికి భోజనం కూడా అందజేశారు. గురువారం నిత్య హారతులతో పాటు సాయంత్రం పల్లకి సేవ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వందేళ్ళగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానం







*పాల్వంచ, డిసెంబర్26 , (ప్రజాజ్యోతి ):* ఆధునిక భారతదేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర, త్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది, దేశ భవితకు కమ్యూనిజమే మార్గం సీపీఐ జిల్లా కార్యదర్శి స్కె సాబీర్ పాషా, ప్రజాఉద్యమాలకు పార్టీ శ్రేణులు అనునిత్యం పునరంకితం కావాలి, అమరుల త్యాగాలు వృదాకానివ్వం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచలో లో ఘనంగా సీపిఐ శతవసంతాల వార్షికొత్సవాలు, పాల్వంచ పట్టణంలో భారీ ప్రదర్శిన ఎరుపెక్కిన పాల్వంచ, పాండురంగాపురం పంచాయతీలో వంద సంవత్సరాల పైలాన్, అమరజీవి ఎర్రగడ్డ సత్యనారాయణ స్మారక స్థూప ఆవిష్కరణ

# ఘనంగా సీపీఐ శతజయంతి వేడుకలు

*ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:* మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శతజయంతి వేడుకలను గురువారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని జగన్నాథపురం, ములకలపల్లి, కోమరంభీం నగర్ , ధర్మన్ననగర్ గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి యూసఫ్ మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 చివరలో కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడిందన్నారు. భారతదేశములో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాను ఎం. ఎన్. రాయ్, ఎవెలిన్ రాయ్–ట్రెంట్, అబాని ముఖర్జీ, రోసా ఫిటింగోవ్, మహ్మద్ అలీ, మొహమ్మద్ షఫీక్, లు భారతదేశ పరిస్థితులకు తగినట్లుగా రూపొందించారని, పార్టీ ని స్థాపించి నేటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. నాటి స్వతంత్ర ఉద్యమం నుంచి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీయే అని అన్నారు. నైజాంలకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలే అని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి , కోసం పేద వాడికి అండగా పోరాడేది కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. వందేళ్ళ గా ఎర్ర జెండా ను మోస్తున్న వీరులకు వారి కుటుంబాలకు , వీర మరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలు తో పార్టీ ని కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు సెల్యూట్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, నాయకులు షేక్ జబ్బార్, వీరునాయక్, ఇమాన్యుల్, బైరు సాయి, ముకేష్, తదితరులు పాల్గొన్నారు.







## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి





*ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:* గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గురువారం మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో ఓ ప్రవేటు కార్యక్రమానికి హాజరైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దినసరి సితక్క, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణలకు పంచాయితీ కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గంటా శ్రీనివాసరావు, చిక్కుల శ్రీను, చిటికె రామకృష్ణ, వర్క రుక్మధరావు, గద్దల మహేష్, వగ్గేల ధారయ్య, వర్షా పోట్టి, వెలకం రాఘవులు, కుంజా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క



*ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:* మండలంలోని సీతాయిగూడెం గ్రామంలోని తన బంధువులు కుంజా సంతోష్ ఇంట్లో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో ములుగు ఎమ్మెల్యే గ్రామీణాభివృద్ధి, మాతా శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి సీతక్క పాల్గొని, కేక్ చేసి చేశారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తోపాటు మంత్రి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రి ని కలిసిన వారిలో కాంగ్రేస్ నాయకులు కారం సుదీర్, పెటేటి నరసింహారావు, అనుమాల సత్యనారాయణ, మడకం చిరుమప్ప, పాలకుర్తి రత్నభూషణం, మడకం శ్రీను, పామర్తి కృష్ణ అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ, అన్నపురెడ్డి పల్లి, ములకలపల్లి, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు వేముల నరేష్, కోడిమే వంశీ, గుంటూరు సాయిరాం, అహ్మద్ బాలాజీ, ప్రమోద్, వంశీ, షాబాబా, సాయి, పాలకుర్తి రవి, టిడిపి నాయకులు కిసరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ







**భద్రాచలం, డిసెంబరు 26, (ప్రజాజ్యోతి ):**

దక్షిణ అయోధ్య భద్రాచలం లో గురువారం మండల పూజలు ముగింపు సందర్భంగా అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్స వం ఘనంగా నిర్వహించారు. గురువా రం మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నదా న కార్యక్రమం అయ్యప్ప స్వామి దేవాలయం నందు నిర్వహించారు .అనంతరం రాత్రి కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో మహాపడి పూజ మహోత్సవం అం గరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భద్రాచలం మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాము లు, భక్తులు ,పట్టణ ప్రముఖులు పాల్గొ ని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడి పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఆలపించిన అయ్యప్ప పాటలు అందరిని అలరించాయి.



### ఎర్ర జెండాకు వందేళ్లు...

# పేదల అండగా ఎర్రజెండా

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**

**త్యాగాల నిదర్శనమే ఎర్రజెండా**

**సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్**

**అశ్వాపురం, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి**

ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, ప్రజల శ్రమ దోపిడి నుంచి భూస్వాముల అరాచకలను ఎదిరిస్తూ ప్రజలకు అండదండలుగా ఉంటూ పోరాటస్ఫూర్తిగా ముందుకు సాగిపోతున్న ఎర్రజెండా సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ, సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ . సిపిఐ 100 వ ఆవిర్భావ వార్షికోత్సవాలను అశ్వాపురం మండలం లో ఆటో సెంటర్లో, హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ గేటు ఎదురుగా, కాలువ బజార్లో, మల్లెలమడుగు సెంటర్లో, మొండికుంట సెంటర్లో, అమేర్ధ కాలనీలో, వివిధ ప్రాంతాలలో ఘనంగా అరుణ పతాకాల ఆవిష్కరణలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజలకోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టలకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మొకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐద న్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు, ,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, వేల్పుల మల్లికార్జున్, రెడ్డి అరుణ, నెల్లిపోక సొసైటీ వైస్ చైర్మన్ కమటం సురేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, అనంతనేని శేఖర్, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, చెలికాని శ్రీనివాస్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, అమేర్ధ పంచాయతీ మాజీ సర్పంచ్ బండ్ల సీతమ్మ, బండ్ల తిరుమలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్‌సాయి, ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కనపల్లి నాగేంద్రబాబు, ఏఐవైఎఫ్ మండల నాయకులు, రెడ్డిబోయిన వెంకన్న, లంకెల శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ మండల నాయకులు ముద్దుశెట్టి నరసింహారావు, సిపిఐ మండల నాయకులు, తేలం వెంకటరమణ, ఇరుగు శ్రీకాంత్, కంగాల లక్ష్మయ్య, మిత్తుల జి ఆర్, శెట్టి విజయ్, సబ్కా నవీన్, సాయి, పుల్లారావు, ఇరుగు గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.




# సీఆర్టీ కాంట్రాక్టు ఉపాధ్యాయుల మౌన ప్రదర్శన

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 26 ప్రజాజ్యోతి :**

ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 7వ రోజుకు చేరుకుంది. ఏడవ రోజు గురువారం కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఐటీడీఏ సమ్మె శిబిరం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు వినూత్నంగా ముఖానికి నల్లబ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం నుంచి పాత మార్కెట్ మీదుగా అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఈ నిరసన ప్రదర్శన సాగింది. అనంతరం అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు సమర్పించారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదని కాంట్రాక్టు ఉపాధ్యాయులు హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉపాధ్యాయులు, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ సీజ్

**ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

మండలంలోని సీతారామప్రాజెక్టు కాలువ సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి గురువారం అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా అటవీ శాఖ ట్రాన్స్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని సీజ్ చేసి, జిల్లా కార్యాలయానికి తరలించినట్టు తెలిపారు.